

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ జన్మదిన వేడుకలు గురువారం ఆయన కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. అభిమానులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి శంభీపూర్‌కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు.. సోదరుడు కృష్ణతో కలిసి కట్‌చేసి ఆశీర్వదించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. *– దుండిగల్, అక్టోబర్ 5*

## కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన

జీడిమెట్ల, అక్టోబర్ 5 : సుభాష్‌నగర్ డివిజన్, కృషికాలనీ, జైభవానీ నగర్‌లో రూ.20 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీహాళ్ల నిర్మాణానికి గురువారం స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు మన్నె రాజు, రంగారావు, భాస్కర్‌రెడ్డి, యూసు ప్, లక్ష్మారెడ్డి, ఎం.ఎ.మన్నన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

దుండిగల్, అక్టోబర్ 5 : ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్,ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. వివిధ కాలనీలు/ బస్తీలకు చెందిన ప్రజలు, సంక్షేమ సం ఘాల ప్రతినిధులు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు కలిసి.. సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారు.

## పరుపుల కంపెనీలో అగ్ని ప్రమాదం

జీడిమెట్ల, అక్టోబర్ 5 : షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ పరుపుల కంపెనీలో అగ్ని ప్రమాదం జరిగింది. జీడిమెట్ల ఫైర్ అధికారి సుభాష్ రెడ్డి వివరాల ప్రకారం..... సుభాష్‌నగర్ పైపులైన్ రోడ్డులో ఉన్న నేచర్ స్లీప్ మ్యాట్రిస్ కంపెనీలో గురువారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. కార్మికులు బయటకు పరుగులు తీశారు. జీడిమెట్ల అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను అర్పివేశాయి.


**PAPER CITATION**
**BEFORE THE HON'BLE PRI. CIVIL JUDGE AT RAICHUR**
**O.S. NO. 149 / 2023.**
GANGADHAR V/s PARVATANENI SITA RAMA NAGAMALLESWARA RAO

To
PARVATANENI SITA RAMA NAGAMALLESWARA RAO, S/o. Parvataneni Subba Rao, Age: 56 Years, Occ: Agriculture, R/o. H.No. 4-45, VRS VJR School, Bachupally, K.V. Rangareddy (AP), [Aadhaar No. 4646 5752 3345].

Whereas, the above named Plaintiff has filed a suit for specific performance & such other consequential reliefs with respect to the Suit Schedule Property herein below mentioned.

You are hereby warned to appear in this Court in person or by a Pleader duly instructed on the day of 23/11/2023 at 11'O Clock, in the forenoon, to show cause against the said suit, failing wherein the said suit will be heard and determined Ex-Parte in your absence.

**SUIT SCHEDULE OF PROPERTY**

1. Open Plot No. 20, Panchayat No. 510/512/2/20, measuring 9x12=108 Sq. meter situated at NA Land bearing Sy.No. 510/*/* & 512/*/2 of Singanodi Village, Tq: Raichur the said layout known as "GANDHI NAGAR" bounded by: East: 9 meter Road, West: Plot No. 25, North: Plot No. 21, South: Plot No. 19.
2. Open Plot No. 21, Panchayat No. 510/512/2/21, measuring 9x12=108 Sq. meter situated at NA Land bearing Sy. No. 510/*/* & 512/*/2, of Singanodi Village, Tq: Raichur the said layout known as "GANDHI NAGAR" bounded by: East: 9 meter Road, West: Plot No. 24, North: Plot No. 22, South: Plot No. 20.

Given under my hand and seal of the Court this 29th day of September, 2013.
# By Order of the Court #
Sd/- **Chief Ministerial Officer,**
Prl. civil Judge Court, Raichur.
Through,
**Srinivas A Yadav,** Advocate


## ప్రభుత్వ పాఠశాల అదనపు గదుల భవనం ప్రారంభం

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 5 : ఇటలీకి చెందిన కార్నివాలి ఫౌండేషన్ సేవాసంస్థ నిర్వాహకులు ఇప్పటికే నగరంలో పలు ప్రభుత్వపాఠశాల లకు భవనాలు నిర్మించగా.. గురువారం మరో పాఠశాలను నిర్మించి ప్రారంభించింది. జగద్గిరిగుట్ట డివిజన్, శివనగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాల అదనపు గదుల భవనాన్ని సేవాసంస్థ చైర్మన్ జాకీ, రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ జోసెఫ్‌తో కలిసి ప్రారంభించారు. విద్యార్థులకోసం రూ.55లక్షలు ఖర్చు చేసి తరగతి గదులతో పాటు , అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించారు. కార్యక్రమంలో కార్నివాలి ఇండియా డైరెక్టర్ అట్లూరిరాధిక, చంద్రశేఖర్, హిమబిందు, పాఠశాల వ్యవస్థాపకులు రత్నేశ్వరరావు, ఉపాధ్యాయులు అనురాధ, యోగలక్ష్మి, సుహాసిని, స్రవంతి, శ్రీదేవి, శ్రావణి పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ గ్రామంలో లబ్ధిదారులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పట్టాలను అందజేస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు



హోంమంత్రి మహమూద్‌అలీ, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న లబ్ధిదారుడైన దివ్యాంగుడు ఉసిరిగాని బాబు



పట్టాల పంపిణీకి హాజరైన లబ్ధిదారులు

# యావత్ దేశమంతా తెలంగాణ వైపే..

- ఒకప్పుడు హేళన చేసినోళ్లే... ఇప్పుడు శభాష్ అంటున్నారు...
- సంక్షేమంలో ఆదర్శంగా తెలంగాణ..
- రెండు పడకల ఇండ్ల ప్రారంభం...పేదల గుండెల నిండా సంబురం..
- డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీతో పేదల గుండెల్లో నిలిచిన సీఎం కేసీఆర్
- హోంమంత్రి మహమూద్‌అలీ
- హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్/జీడిమెట్ల/జగద్గిరిగుట్ట, అక్టోబర్ 5: ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఢిల్లీలో అప్పటి ఆంధ్రపాలకులు తమ ఆందోళనలను చూసి హేళన చేశారు.. కానీ ఎంతో మంది బలిదానాలు..మరెన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకెళ్తుంటే అదే ఆంధ్రపాలకులు శభాష్ చెప్పుకోవడం యావత్ తెలంగాణకే గర్వకారణమని హోంమంత్రి మహమూద్‌అలీ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ గ్రామంలో డబుల్ బెడ్‌రూంల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంభీపూర్‌రాజుతో కలిసి ఆయన కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, సనత్‌నగర్, కంటోన్మెంట్(సికింద్రాబాద్) నియోజకవర్గాలకు చెందిన 2,550 మంది లబ్ధిదారులైన కుటుంబాలకు ఇండ్ల పట్టాలను అందించారు.

ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గోల్డెన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే సాధ్యమైందన్నారు. అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు తట్టుకోలేక పూటకో వేషంతో జిమ్మిక్కు రాజకీయాలకు తెరలేపుతున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా...సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులకు, తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు తెలుస్తుందన్నారు. నగరంలో లక్ష ఇండ్లను కట్టి పేదలకు పంచుతామని ఆనాడు సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకొని బడుగు, బలహీనవర్గాలకు చెందిన లబ్ధిదారులకు అందించి తీరామన్నారు. ఇది ఇప్పటితోనే ఆగిపోలేదని, ఇది నిరంతరాయంగా కొనసాగే ప్రక్రియ అని, అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు పడకల ఇంటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

### సీఎం కేసీఆర్ హయాంలోనే ప్రజా సంక్షేమం



ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రజా సంక్షేమం , అభివృద్ధి జరుగుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నగరంలో లక్ష పడకల ఇండ్లను పూర్తి చేయగా.. ప్రస్తుతం 70 వేల ఇండ్లను ఇప్పటి వరకు లబ్ధిదారులకు పంపిణీ చేశామని, మరో 30 వేల ఇండ్లను త్వరితగతిన పంపిణీకి సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దాదాపుగా 12వేల ఇండ్ల నిర్మాణం జరిగిందని, వీటిలో ఇప్పటికే 9 వేల ఇండ్లు పూర్తి చేసుకొని అర్హులైన లబ్ధిదారులకు అందించగా.. మరో 3 వేల ఇండ్లు పంపిణీకి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

### దేశంలోనే ఆదర్శంగా నిలిచింది : ఎమ్మెల్సీ



రెండు పడకల ఇండ్ల నిర్మాణ పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆశించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్‌డీఓ శ్యాంప్రసాద్, జోనల్ కమిషనర్ మమత, నిజాంపేట్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, రావుల శేషగిరిరావు, పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, పార్టీ సీనియర్ నేత సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్‌రాజు, తోకల నగేశ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల అభిప్రాయాలు..

### కేసీఆర్‌కు రుణపడిఉంటాం..



పేదలకష్టాలు తెలిసిన గొప్ప నేత సీఎం కేసీఆర్. బంగారంలాంటి ఇండ్లు ఇచ్చి మాలాంటివాళ్లను లక్షాధికారులను చేశారు. మేము చేసింది కేవలం అర్జీ పెట్టుకోవడమే.. మిగతా అంతా ప్రభుత్వమే సాయపడింది. రెండు విడతల్లో రాకపోయినా ఆశతో ఎదురు చూస్తే..ఫలితం ఇప్పుడు దక్కింది. *– అక్తర్‌బేగం, జగద్గిరిగుట్ట*

### పేదల గుండెల్లో సీఎం కేసీఆర్..



ప్రభుత్వం .. కళ్యాణలక్ష్మి, రైతు బంధు, పింఛన్లు లాంటి పథకాలు ఇచ్చి ప్రజలకు మంచిచేసింది. ఇప్పుడు డబుల్ బెడ్‌రూం అందజేసి కష్టాలు శాశ్వతంగా దూరం చేసింది. పేదల గుండెల్లో సీఎం కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోయే పనులు చేస్తున్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చి చాలామందికి మేలు చేయాలి. మాకు జరిగిన మంచిని పదిమందికీ చెప్పి ప్రభుత్వానికి మద్దతు పలుకుతాం. *– పి.దేవి, జగద్గిరిగుట్ట*

### ఎవరికీ రూపాయి ఇవ్వలే..



చాలామంచి ప్రాంతంలో డబుల్ బెడ్‌రూం దక్కడం ఆనందంగా ఉంది. ఐదేండ్ల కిందట అప్లై చేసుకుని ఎదురు చూశాం అంతే. ఎవరికీ నయాపైసా ఇవ్వకుండానే ఇల్లు సొంతం అయ్యింది. కేసీఆర్ దయతో మా లాంటి వేలాదిమందికి ఇండ్లు ఇవ్వడం గొప్ప విషయం. *– సాహిదాబేగం,కుత్బుల్లాపూర్*

### వికలాంగులను దయతో చూశారు..



పేదలను కేసీఆర్ పెద్దన్నలా ఆదుకుంటున్నారు. కేటాంపుతోపాటు మా అవసరాలు తీర్చేలా మెదటి అంతస్తులోనే ఫ్లాటు ఇవ్వడం ఆయన గొప్పతనం. పంచరు దుకాణం నడిపే నాకు సొంతిల్లు దక్కడంతో దర్జాగా బతకడానికి మరింత ధైర్యం వచ్చింది. *– ఉసిగారిబాబు, దుండిగల్*

### పేదలందరికీ న్యాయం..



మాప్రాంతానికి సమీపంలో డబుల్‌బెడ్‌రూం బిల్డింగులు నిర్మించారు. చాలామంచి స్థలంలో కట్టారు. చూసినప్పుడల్లా మాక్కూడా వస్తే బాగుండు అనిపించేది. ఇప్పుడు స్థానికుల్లో చాలామందితోపాటు మాక్కూడా దక్కింది. ఇంకా రాని వారికోసం కడుతున్నారని తెలిసింది. తప్పకుండా పేదలందరికీ న్యాయం జరుగుతుంది. *– దారా అరుణ , దుండిగల్*

### సహాయం చేసినవారికి దన్యవాదాలు



నాణ్యతతో కూడిన విశాలమైన డబల్‌బెడ్‌రూం రావడానికి కారణమైన అందరికీ కృతజ్ఞులు. రూపాయి ఖర్చులేకుండా, ఎవరి చుట్టూ తిరక్కుండా ఫ్లాటు ఇవ్వడం కేసీఆర్ గొప్పతనం. ఎలాంటి అనుమానాలు లేకుండా లాటరీ విధానంలో ఇవ్వడం బాగుంది. రానివారికి భవిష్యత్‌లో మేము కూడా పొందగలమనే నమ్మకంకలిగించారు. *– బిక్కీబాయి, దుండిగల్*